క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండలం యడ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పెనుగుదురుపాడు, వలివేరు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ దోనేపూడి అర్జునరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లేన్ల మరమ్మతుల దృష్ట్యా సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

యడ్లపల్లి(వేమూరు): చుండూరు మండలం యడ్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పెనురుద్రపాడు, వలివేరు గ్రామాల్లో విద్యుత్ లేన్ల మరమ్మతులు దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజినీరు దోనేపూడి అర్జునరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.


సమ్మె జయప్రదం చేయాలి

భట్టిప్రోలు: దేశంలో గ్రామీణ బ్యాంకులను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఏఐఆర్ఆర్ బీఈఏ పిలుపు మేరకు శుక్రవారం గ్రామీణ బ్యాంకులు దేశ వ్యాప్తంగా సమ్మెకు శ్రీకారం చుట్టినట్లు సీజీజీ బ్యాంక్ స్టాఫ్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ మన్నెం సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 22 వేల శాఖల ద్వారా 43 కోట్ల ఖాతాదారులకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల జాతీయ గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేయాలని ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

కర్లపాలెం: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులు భర్తీ చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీఓ నేతాజీ గురువారం ప్రకటనలో తెలిపారు. వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలకు హాజరయ్యే విధంగా ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సమాచారం అందించాలని పేర్కొన్నారు. మండలంలో మొత్తం 22 వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ నేతాజీ తెలిపారు.

బావాజీతోటలో తాగునీటి సమస్యకు పరిష్కారం



రేపల్లెరూరల్: మండలంలోని మేజర్ పంచాయతీ పేటేరులోని బావాజీతోటలో తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైను పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పంచాయతీ నిధులు రూ.4లక్షలతో బావాజీతోటలో పనులు ప్రారంభించారు. 70కిపైగా గృహాలు ఉండే బావాజీతోట పరిసర ప్రాంతాల్లో పైపులైన్ సౌకర్యం లేకపోవటంతో కాలనీ వాసులు బోరు నీటిపై ఆధార పడ్డారు. ఎంపీ మోపిదేవి వెంకటరమణారావుకు తమ సమస్య విన్నవించగా పరిష్కారం చూపారని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం బావాజీతోటలో సర్పంచ్ వసుమతి ఆధ్వర్యంలో మినీవాటర్ ట్యాంకర్‌తో పాటు ఇంటింటికి పైపులైను పనులు వేగంగా సాగుతున్నాయి.

భట్టిప్రోలుకు చేరిన బీజేపీ ప్రజాపోరు యాత్ర



భట్టిప్రోలు: నరేంద్ర మోది ప్రభుత్వానికి మద్దతుగా బీజేపీ చేపట్టిన ప్రజా పోరు యాత్ర-2 కార్యక్రమం గురువారం భట్టిప్రోలుకు చేరింది. స్థానిక రథం సెంటర్‌లో యాత్రను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణ గణేష్‌బాబు మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు నాదెళ్ల ప్రభాకర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మందా జగన్నాథం, వేమూరు అసెంబ్లీ కన్వీనర్ గల్లా వెంకట కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి, ఐలవరం ఎంపీటీసీ మురుగుడు శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు అద్దేపల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లు

వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనరఘుపతి



సేవ వజ్ర అవార్డులు అందుకున్న వంటీర్లతో ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల అర్బన్ : ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకు చేరవేస్తున్న సంక్షేమ రథసారథులు వలంటీర్లు అని బాపట్ల శాసనసభ్యుడు కోన రఘుపతి అన్నారు. గురువారం బాపట్ల వ్యవసాయ కళాశాలలోని బీవీ నాథ్ ఆడిటోరియంలో గ్రామ వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ అర్హులందరికీ నవరత్నాల సంక్షేమ పథకాలు చేరాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ఆయన మానస పుత్రిక వలంటీర్, సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నిష్పక్షపాతంగా సేవ చేస్తున్న వలంటీర్లను కించపరిచేల ప్రతిపక్షాలు, పచ్చ మీడియా చేస్తున్న దుష్ప్రచారానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే రఘుపతి పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రాధాన్యం ఇచ్చిన వాలంటీర్ల సేవలను ప్రజలు, ప్రభుత్వం ఎప్పటికీ మరువవన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి వలంటీర్ వ్యవస్థ వెన్నుముక లాంటిదని అభివర్ణించారు. పొరపాటున చంద్రబాబు సీఎం అయితే వలంటీర్ వ్యవస్థను, ఇప్పుడున్న పథకాలను రద్దు చేస్తారన్నారు. మళ్లీ జన్మభూమి కమిటీల రాజ్యమేలతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాపట్ల నియోజకవర్గంలో మొత్తం 1,255 మంది వలంటీర్లలో.. ఐదుగురికి సేవ వజ్ర, 20 మందికి సేవ రత్న అవార్డులు ఇచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గంలో రూ.1150 కోట్లు లబ్ధిదారులకు వలంటరీ వ్యవస్థ ద్వారా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, కర్లపాలెం, పీవీ పాలెం మండలాల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కె.రాఘవరెడ్డి, వై.ఏడుకొండలు, యు.లీల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కె.సుధీర్‌బాబు, జేసీఎస్ కన్వీనర్లు వి.డేవిడ్, సీహెచ్.రాజశేఖర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.కృష్ణమూర్తి, బాపట్ల జెడ్పీటీసీ పి.ఎస్తేరు రాణి, ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, రాష్ట్ర మత్స్యకార సంఘం డైరెక్టర్ కె.చెంచయ్య, జోగి రాజా, బాపట్ల, కర్లపాలెం, పీవీ పాలెం మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఏపీఎం డి.సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే వలంటీర్లకు గుర్తింపు



ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. గ్రామంలో పనిచేసే నన్ను గుర్తించి సేవా వజ్ర అవార్డును అందించడం ఆనందంగా ఉంది. – యు.ఇందుమతి, కొండుబోట్ల వానిపాలెం వలంటీరు, బాపట్ల.

చెప్పలేనంత ఆనందం



ఈ రోజు నాకు సేవ వజ్రా అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది. దీంతో మరింత బాధ్యత పెరిగింది. కష్టపడి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తాను. –కె. కిరణ్మయి, ఖాజీపాలెం వలంటీరు, పీవీపాలెం.

గర్వంగా ఉంది



ప్రజలకు సేవలు అందిస్తున్న నన్ను గుర్తుంచి అవార్డుకు ఎంపిక చేయడం గర్వంగా ఉంది. ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చేయడం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమైంది. – జి.శాంతకుమారి, కంకటపాలెం వలంటీరు, బాపట్ల.

వలంటీర్ల సేవలు అమూల్యం

సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు



సేవా వజ్ర అవార్డు అందుకున్న వలంటీర్లకు వరికూటి సత్కారం

చుండూరు(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా నిలిచి, సంక్షేమ పథకాలు అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వలంటీర్లు మరింత ఉత్తమ సేవలందించాలని ఆయన అకాంక్షించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు పురస్కారాలు ప్రదానం చేశారు. చుండూరు మండలంలో 207 మంది వలంటీర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. సేవా వజ్ర అవార్డు 2, సేవా రత్న 5, సేవా మిత్ర 197 మందికి అవార్డులు ప్రదానం చేశారు. వలివేరు గ్రామ సచివాలయ వలంటీర్ గండికోట లక్ష్మీతిరుపతమ్మ, బడుగు నాగదుర్గకు ఫిరంగిపురంలో జరిగిన సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సేవా వజ్ర పురస్కారం ప్రదానంచేశారు. మిగిలిన వలంటీర్లు కూడా బాగా పనిచేసి సేవా వజ్ర అవార్డు, సేవా రత్న అవార్డులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాలది రూబేను, గ్రామ సర్పంచ్ వుయ్యూరి అప్పిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రాఘురామరెడ్డి, ఎంపీటీసీ అమర్తలూరు ప్రవీణ్, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గాదె శివరామ కృష్ణారెడ్డి, షేక్ ముంతాజీ, అనపురెడ్డి వీరా రెడ్డి, ఎంపీడీఓ అరుంధతి పాల్గొన్నారు.

ఆత్మాభిమానమే ఉయ్యాలవాడ ఆయుధం

డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు



నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు

బాపట్ల : ఆత్మాభిమానమే వ్యక్తిత్వ వికాసానికి పునాది అని రుజువు చేసి, అమరుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం ఆదర్శనీయమని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వ్యవసాయ కళాశాలలో గురువారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీన్ మాట్లాడారు. కర్నూలు జిల్లా, కోయిలకుంట్ల మండలం, రూపనగుడి గ్రామంలో 1805లో పెద మల్లారెడ్డి, రూపమ్మ దంపతులకు జన్మించిన నరసింహారెడ్డి బ్రిటిష్ సామ్రాజ్య వాద గుత్తాధిపత్యాన్ని ఎదురించి, వారిని భారతదేశం నుంచి తరిమికొట్టాలనే ధ్యేయంతో ప్రజల్లో చైతన్యం కలిగించారన్నారు. 1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా పేర్కొనబడిన సిపాయిల తిరుగుబాటుకు పదేళ్ల ముందే స్థానిక నాయకులైన పాలెగాళ్లను ఐక్యం చేసి బ్రిటిష్ పాలకులు విధించిన కప్పాన్ని కట్టడానికి నిరాకరించారన్నారు. బ్రిటిష్ దుష్ట పాలనపై తిరుగుబాటు చేసి, పలు సైనిక కార్య కలాపాలను నిర్వహించి.. 1847 ఫిబ్రవరి 22న వీర మరణం పొందారన్నారు. ఆఖరి క్షణం వరకు ఆదర్శ జీవితాన్ని గడిపి తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎదురు నిలిచిన నరసింహారెడ్డి వీర మరణం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనదన్నారు. ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.కె.శ్రీనివాస రావు, డాక్టర్ సి. సంధ్యారాణి, డాక్టర్ కె.విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీగా బీసీ సంక్షేమ సంఘం

సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగన్నల శ్రీను



సమావేశంలో మాట్లాడుతున్న బాదుగన్నల శ్రీను

ఐలవరం(భట్టిప్రోలు): బీసీలను ఇకపై మోసం చేయలేరని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగన్నల శ్రీను పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మండలంలోని ఐలవరంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శ్రీను మాట్లాడుతూ ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మూడు అసెంబ్లీ సీట్లు బీసీలకు కేటాయించాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. బీసీల రక్షణ చట్టాల కల్పనపై సమగ్ర వివరణనివ్వాలని కోరారు. రానున్న రోజుల్లో బీసీ సంక్షేమ సంఘం ఓ పార్టీగా ఆవిర్భవించేలా అధ్యక్షుడు కేసన శంకరరావు ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. త్వరలో వేమూరు నియోజకవర్గంలో బీసీ గర్జనను నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, వేమూరు నియోజక వర్గ అధ్యక్షుడు రాయన ప్రసాదు, జిల్లా కార్యదర్శి ఈడే శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కూరపాటి రఘురామయ్య, యరగ్ల సాంబయ్య పాల్గొన్నారు.

ఘనంగా కస్తూర్బాగాంధీకి నివాళి

తెనాలి: ప్రపంచ ఆదర్శ మహిళ కస్తూర్బాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మా సేవాశాంతి ఆశ్రమంలో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు వజ్రాల రామలింగాచారి నేతృత్వంలో ఆశ్రమంలోని కస్తూర్బా, గాంధీ విగ్రహాలకు పూజలు చేశారు. తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా నేలపాడు పరిధిలో మాతా కస్తూర్బా గాంధీ సేవాశాంతి ఆశ్రమానికి అంకురార్పణ చేసినట్టు రామలింగాచారి వెల్లడించారు. కస్తూర్బా విశిష్టతను నేటితరానికి తెలియజేయాలనే భావనతో కస్తూర్బాగాంధీ పేరుతో ట్రస్ట్ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. గాంధీ మార్గంలో అతి సాధారణ జీవితాన్ని గడిపిన ఆదర్శ మహిళ కస్తూర్బా ఆశ్రమాన్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. కన్నెగంటి బాపనయ్యచౌదరి, మండలి ధనుంజయరావు, వై.కోటేశ్వరరావు, ఎల్.రవి, బి.నాగభూషణరావు, విజయరత్నకుమారి, రాచపూడి సుజాతదేవి, పి.కుటుంబరావు, రాఘవయ్య శాస్త్రి పాల్గొన్నారు.

క్షుణ్ణంగా ఓటరు జాబితా పరిశీలన



బీఎల్వోలకు దిశానిర్దేశం చేస్తున్న అధికారులు

చెరుకుపల్లి: బీఎల్వోలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు సక్రమంగా నిర్వర్తించాలని తహసీల్దారు ఆర్.బ్రహ్మం ఆదేశించారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో గురువారం బీఎల్వోలు, సూపర్‌వైజర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. అందులో మృతులు, డబుల్ ఎంట్రీ, గ్రామాల్లో శాశ్వతంగా నివాసం లేని వారి ఓట్లను గుర్తించి ఫారం-7 ద్వారా తొలగించాలని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటి వరకు వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం తదితరాలను బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మండలంలోని 60 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కనీస వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువ జరిగిన గ్రామాల్లో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహసీల్దారు శాంతకుమారి, ఆర్ఐ మౌనిక పాల్గొన్నారు.

ఐక్యంగా వైఎస్సార్ సీపీ విజయానికి కృషి



చెరుకుపల్లిలో ప్రచారం ప్రారంభంలో సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్

ఇంటింటి ప్రచారంలో సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్

చెరుకుపల్లి: ఐక్యంగా పనిచేసి, రానున్న ఎన్నికల్లో రేపల్లెలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో, గుళ్లపల్లిలో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఐ లాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ నవరత్నాల సంక్షేమ పథకాలు అర్హులందరికీ అదించారన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాల్లో దేశంలో ఎక్కడా జరగని విధంగా నాడు-నేడు కార్యక్రమం ద్వారా పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సంక్షేమ పథకాలు మరింత మంది పేదలకు పది కాలల పాటు అందాలంటే జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించాలని, అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని ఈవూరి కోరారు. ఎన్నికలు సమీస్తున్న కొద్ది ప్రతిపక్ష పార్టీలు ప్రజలను మరోమారు మోసం చేసేందుకు సిద్ధమయ్యాయని, అబద్ధపు హామీలతో ప్రచారం చేస్తున్నారని.. వాటిని ఎవ్వరూ నమ్మొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో గణేష్ సతీమణి డాక్టర్ కేశవతి, కుమారుడు సృజన్, మాజీ ఎంపీపీ తాతా పద్మావతి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ఎల్లెల రవికిరణ్, ఎంపీటీసీలు నాగుల నరసింహారావు, పాలపర్తి రాణి, వార్డు సభ్యులు అన్నం అరుణ్‌కుమార్, అందే శ్రీనివాసరావు, పూనుగుంట్ల శ్రీనివాసరావు, అక్కిశెట్టి శ్రీనివాసరావు, మల్లెల వాసు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు జగనన్న

రేపల్లె రూరల్: అభివృద్ధికి, సంక్షేమానికి మారు పేరుగా నిలిచిన జగనన్న పేదల గుండెల్లో తన స్థానాన్ని చిరస్థాయిగా నిలపుకున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కైతేపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలను పలకరించేందుకు వెళ్తుంటే తాము పొందిన లబ్ధి వివరాలను తెలియజేస్తూ జగనన్నకే తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని చెప్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో పెసర పంట సాగుచేసి నష్టపోయిన రైతు శేషగిరిరావుకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

వృత్తిలో మార్పులు గమనించండి

తెనాలిఅర్బన్: వృత్తిలో వస్తున్న మార్పులు అందరూ గమనించాలని అరుణజ్యోతి డిస్ట్రిబ్యూటర్ కొత్త శేషకుమార్ సూచించారు. సుల్తానాబాద్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని కుమార్ పంప్స్ కార్యాలయంలో గురువారం ప్లంబర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వృత్తిలో వస్తున్న మార్పులను తెలియజేసి, వారికి కిట్లను ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమంలో సర్ఫ్ పెరల్ సేల్స్ మేనేజర్ సాయి స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

మంచానికే పరిమితమైన వృద్ధ ఓటర్లను గుర్తించాలి

ఎన్నికల అధికారి వసంతరాయుడు



వేమూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీఎల్వోలు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం వేమూరు నియోజకవర్గంలోని 233 మంది బీఎల్వోలతో అవగాహన సదస్సు నిర్వహించారు. రటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు అర్జీలను పూర్తిగా పరిశీలించాలని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. మంచానికే పరిమితమైన వృద్ధులు, దివ్యాంగులను గుర్తించి, వారి ఇంటి వద్దకే వెళ్లి ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు, భట్టిప్రోలు, అమర్తలూరు తహసీల్దార్లు వి.పుల్లారావు, పద్మావతి, కవిత పాల్గొన్నారు.

ప్రతిభ వికాసానికి పోటీ పరీక్షలు దోహదం



నిజాంపట్నం: విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలు వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని ఎంపీటీసీ సభ్యుడు మోపిదేవి హరనాథబాబు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించిన మండల, కాంప్లెక్స్ స్థాయి ప్రతిభ పోటీ పరీక్షల విజేతలకు ఏజీకే పేట ప్రాథమిక పాఠశాలలో గురువారం బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయ సంఘాలు కృషిచేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఉన్నతకి మరింత కృషి చేయాలని కోరారు. ఎస్టీయూ నిజాంపట్నం శాఖ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కొలసాని హరిబాబు, శేషుగోపాలం, ఎస్టీయూ జిల్లా నాయకులు అమర్‌నాథ్, చందు వెంకటేశ్వరరావు, మోపిదేవి తులసీదాసు, పొన్నాడ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు



తెనాలిటౌన్: షరాఫ్‌బజార్‌లో వేంచేసియున్న సువర్చల సమేత పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం సూర్యప్రభ వాహన సేవ నిర్వహించారు. సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ వైభవోపేతంగా నిర్వహించారు. వైఖానస ఆగమ పండితులు ఎంజీఎల్ రఘురామ్, వేదాంతం నాగమారుతీ, ఆలయ అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో వైదిక క్రతువు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృందం సభ్యులు ఆలపించిన అన్నమయ్య కీర్తనలు అలరించాయి. శుక్రవారం సువర్చల హనుమత్ కల్యాణం, శనివారం శ్రీవారి రథోత్సవం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి అవుతు శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్‌బీ శివ దంపతులు, నిఖిల్ శాండిల్యా దంపతులు, దాతలు గుడివాడ బాలకృష్ణ దంపతులు, గుడివాడ తిరుమల నాగమల్లేశ్వరరావు దంపతులు, కొల్లిశెట్టి లక్ష్మణరావు దంపతులు, సంకీర్తన బృందం అధ్యక్షురాలు అనురాధ, అర్చకులు కిరణ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

సాహితీరత్న పూర్ణ ప్రజ్ఞాచారికి సత్కారం

తెనాలిటౌన్: అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా బాపట్ల రచయిత సంఘం వారు నిర్వహించిన కవితల పోటీలో రూరల్ మండలం కొలకలూరుకు చెందిన సాహితీరత్న పూర్ణ ప్రజ్ఞాచారి పాల్గొన్నారు. బాపట్లలో విజయలక్ష్మీపురం రోటరీ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితా పోటీలలో పాల్గొని తన ప్రతిభను కనబరచి విజేతగా నిలిచారు. పోటీల నిర్వాహకులు తిమ్మల శ్యామ్‌సుందర్, నందిరాజు విజయ్‌కుమార్, డాక్టర్ జగదీష్, శ్రీధర్, తదితరులు పూర్ణా ప్రజ్ఞాచారిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణ ప్రజ్ఞాచారిని కొలకలూరు గ్రామంలోని కళాకారులు, పెద్దలు అభినందించారు.